మహబూబ్‌నగర్

వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

జిల్లా అభివృద్ధి పైన సమీక్ష..

జిల్లా కలెక్టర్‌తో సమావేశమైన ఎమ్మెల్సీ చల్లా,ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి,విజయుడు

గద్వాల ప్రతినిధి జూన్ 6 ప్రభాతవార్త : గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్, గద్వాల నియోజకవర్గంలలోని అభివృద్ధి కార్యక్రమాల పైన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి ఎమ్మెల్యే విజయుడు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిలు గురువారం కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను పైన చర్చించడం జరిగినది. త్వరలోనే పాఠశాలలు పున ప్రారంభ కావడం జరుగుతుందని, రావున పాఠశాలలోని చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా రాబోయే వర్షాకాలం కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని గ్రామాలలో సరైన రోడ్డు లేకపోవడం వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. కాబట్టి రోడ్లకు మరమ్మతులు చేయాలని కోరారు. అదే విధంగా గ్రామాల అభివృద్ధి కోరకు నిధులను విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం ద్వారా మాట్లాడి వెంటనే గ్రామీణ ప్రాంతాల లోని అభివృద్ధి కోరకు నిధులను విడుదల చేసే విధంగా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా అలంపూర్ నియోజక వర్గంలో పెండింగ్లో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలను త్వరగా పూర్తి అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు.

జిల్లా కలెక్టర్ తో సమావేశమైన ఎమ్మెల్సీ చల్లా, ఎమ్మెల్యేలు

ప్రయాణ ప్రాంగణంలో

వెలగని విద్యుత్ దీపాలు..

రాత్రిపూట ప్రయాణీకులకు ఇక్కట్లు

మక్తల్ రూరల్, జూన్ 06 ప్రభాతవార్త : మక్తల్ ప్రయాణ ప్రాంగణంలో రాత్రిపూట విద్యుత్ దీపాలు వెలగడం లేదు. గత కొన్ని రోజులుగా లైట్లు వెలగకపోగా రాత్రిపూట ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్నారు. బస్సులు ప్రాంగణంలోకి వచ్చినప్పుడు మాత్రమే వెలుతురు ఉంటుంది. వాహనాలు వెళ్లిన తర్వాత మళ్లీ చీకట్లు అలుముకుంటున్నాయి. అలాగే చీకట్లు అలుముకోవడం వలన హైదరాబాద్ నుండి రాయిచూర్‌కు, రాయిచూర్ నుండి హైదరాబాద్ వెళ్లే బస్సులు రాత్రిపూట ప్రయాణ ప్రాంగణం లోపలికి రావడం లేదు. రాత్రిపూట చీకట్లో పోవడం వలన రోడ్డుపై ఆపి అక్కడికే ప్రయాణీకులు వెళుతున్నారు. వీటిని వెంటనే పునరుద్దరించి కొత్త లైట్లు వేయాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

వెలగని విద్యుత్ దీపాలు

మూల్యాంకనంలో

దోషాలను నియంత్రించాలి..

తమ తమ సెల్‌ఫోన్లను చీఫ్ ఎగ్జామినర్ల వద్ద ఉంచాలి

క్యాంపు అధికారి డా. శ్రీధర్ సుమన్

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 06 ప్రభాతవార్త : ఇంటర్మీడియ్ స్పాట్ వ్యాల్యుయేషన్ క్యాంపులో సబ్జెక్టుల వారిగా స్ట్రూటినైజర్లు మూల్యాంకనంలో దోషాలను నియంత్రించాలని క్యాంప్ అధికారి, జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ అన్నారు. గురువారం తెలుగు, ఇంగ్లీష్, సంస్కృతం, సివిక్స్, గణితం, ఫిజిక్స్, ఎకనామిక్స్ ఏడు సబ్జెక్టుల స్ట్రూటినైజర్లకు తగు సూచనలిస్తూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పాట్ వ్యాల్యుయేషన్ క్యాంపులో విధులు నిర్వహించేవారు బోర్డు నిబంధనల మేరకు అతి జాగ్రత్తగా మూల్యాంకనం చేయాలని అన్నారు. బాలుర జూనియర్ కళాశాలలో స్పాట్ వ్యాల్యుయేషన్ క్యాంపులో కీలక విధులు నిర్వర్తిస్తున్న వ్యాల్యుయేషన్ అధికారుల వివిధ రిజిస్టర్లను, వసతులను పనితీరును పరిశీలించి ఎగ్జామినర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మొదటి స్పెల్ మూల్యాంకన సిబ్బంది నియామకంతో పాటు మూల్యాంకనంలో తరచుగా ఏర్పడుతున్న దోషాలను నివారించాలని బోర్డు సూచనల మేరకు స్ట్రూటినైజర్లు బ్లిండ్ దోషాలు, పోస్టింగ్, టోటలింగ్ లోపాలు తదితర అంశాల పట్ల అతి జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, ఎక్కడైనా సందేహం వస్తే చీఫ్ -మిగతా4లో..

మాట్లాడుతున్న డివిఈఓ శ్రీధర్ సుమన్

బడిబాట ఘరూ..



బడిబాట కార్యక్రమంలో డీఈవో, అధికారులు

- ఈనెల 6నుంచి 19వరకు కార్యక్రమాలు
- 12నుంచి పాఠశాలలు పునర్‌ప్రారంభం
- ఇప్పటికే జిల్లాలకు చేరిన పుస్తకాలు
- ఈనెల 19వరకు ప్రత్యేక కార్యాచరణ..
- అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో సుందరీకరణ..
- జిల్లాల్లో తుదిదశకు చేరిన పనులు

రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నది. అందులో భాగంగా ఇప్పటికే ఉచిత విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నది. పౌష్టికాహారంతోపాటు కార్పొరేట్ స్థాయిలో విద్య, పుస్తకాలు, ఏక రూప దుస్తులతోపాటు సన్నబియ్యంతో కూడిన భోజనం అందిస్తున్న విషయం తెలిసిందే. తాజా ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద వందలాది పాఠశాలలను అత్యాధునిక వసతులతో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నది. వీటికి ఇప్పటికే నిధులు విడుదల కాగా, పనులు తుది దశకు చేరుకున్నాయి. విద్యార్థులకు పంపిణీ చేసే పుస్తకాలు కూడా ఇప్పటికే జిల్లాలకు చేరుకున్నాయి. ఈక్రమంలో గురువారం నుంచి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రా.జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. ఈనెల 12న పాఠశాలలు తెరుచుకోనుండగా ఈనెల 19వరకు అధికారులు బడీడు పిల్లలను బడిలో చేర్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

- మహబూబ్‌నగరన్ బ్యూరో, జూన్ 6, ప్రభాతవార్త

అమ్మ ఆదర్శ పాఠశాలలుగా..

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా సర్కారు అడుగులు వేస్తున్నది. అందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పనకు కృషి చేస్తున్నది. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాకు 18.50కోట్లు మంజూరు చేయగా, 490 పాఠశాలల్లో పనులు ప్రారంభించారు. మొదటి విడుతగా నాలుగున్నర కోట్లు మంజూరు చేయగా ఎంపిక చేసిన పాఠశాలల్లో నీటి వసతి, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారు. ఇప్పటికే విద్యార్థులకు సన్నబియ్యంతో కూడిన భోజనంతోపాటు ఏక రూప దుస్తువులు,పుస్తకాలు ఉచితంగా అందిస్తున్నది.

విద్యార్థుల సంఖ్యను పెంచుతాం.. జిల్లాలో బడీడు పిల్లల సంఖ్యను పెంచుతాం. గత యేడాది కంటే బడీడు పిల్లలను బడిలో చేర్పించేందుకు కృషి చేస్తున్నాం. ఈనెల19వరకు బడి బాట కార్యక్రమంలో గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి బడీడు పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పిస్తాం. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలల మీద కూడా దృష్టి కేంద్రీకరించాం.
- రవీందర్, డీఈవో, మహబూబ్‌నగర్

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో..

బడిబాట కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ గ్రామీణ మండలంలోని ఫతేపూర్ గ్రామం, నవాబుపేట మండలం ఇప్పటూరు గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటను డీఈవో రవీందర్ గురువారం ప్రారంభించారు. బడిబాట ప్రోత్సహించేలా తయారు చేసిన కరపత్రాలను డీఈవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. ఆంగ్ల బోధనతో కూడిన విద్యను మరింత ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన జరుగుతుందని, కావునా బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు.

బడిబాట కార్యక్రమాలు..

- ఈనెల 06నుంచి 19వరకు గ్రామాలు, ఆవాసా ప్రాంతాల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమం
- ఈనెల 7న గ్రామాల్లోని ప్రతి ఇంటినీ సందర్శించి బడి ఈడు పిల్లలు ఎంత మంది ఉన్నారో గుర్తించాలి. గ్రామాల్లో పాఠశాలకు వెళ్లే విద్యార్థులను విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్‌లో నమోదు చేయాలి
- ఈనెల 8నుంచి 10వరకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించాలి. అంగన్‌వాడీ సెంటర్లను విజిట్ చేసి తల్లిదండ్రులను అవగాహన కల్పించాలి. పాఠశాలలో వసతలు, విద్యాబోధనకు సంబంధించి బ్రోచర్లు తయారు చేసి గ్రామాల్లో పంపిణీ చేయాలి. గ్రామంలో ఇప్పటి వరకు ఎన్‌రోల్ చేయని విద్యార్థులను గుర్తించాలి. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి సమీప భవిత సెంటర్‌లో వారిని నమోదు చేయించాలి.
- 11న గ్రామాల్లో గ్రామ సభ నిర్వహించి బడిబాట ఫలితాలపై చర్చించాలి. 12వ తేదిలోపు బడీడు పిల్లలను తప్పక బడిలో చేర్పించేలా చూడాలి.
- 12న పాఠశాలలను మామిడి తోరణాలు, ముగ్గులతో అలంకరించి పండుగ వాతావరణ ఉట్టిపడేలా తీర్చిద్దిద్దాలి. విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించాలి. వందశాతం పిల్లలు పాఠశాలకు హాజరయ్యేలా చూడడం.
- 13న అమ్మ ఆదర్శపాఠశాలలో కార్యక్రమంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, తరగతులు, సబ్జెక్టుల వారీగా అభ్యసన స్థాయిని వివరించాలి. ఎఫ్ఎల్ఎన్, ఎల్ఏపీ కృత్యాలు, కార్యక్రమాలపై అవగాహన
- 14న విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించాలి. ప్రజాప్రతినిధులతో బాలసభలు నిర్వహించి విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలి. పాఠశాలల స్థాయి పిల్లల కమిటీలు, క్లబ్‌లు ఏర్పాటు చేసి బోధనాభ్యసన సామాగ్రితో ప్రదర్శన ఏర్పాటు చేయాలి.
- 15న గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్ డే నిర్వహించడం, ప్రత్యేక అవసరాల పిల్లల నమోదుపై దృష్టి పెట్టి , వైకల్యంతో బాధపడుతున్న వారికి పాఠశాలలు, భవిత కేంద్రాల్లో చేర్పించాలి
- 18న ఆంగ్ల మాధ్యమ తరగతుల నిర్వహణపై తల్లిదండ్రులకు విద్యార్థులకు అవగాహన కల్పించాలి. డిజిటల్ తరగతులపై అవగాహన, పాఠశాలలో మొక్కలు నాటడం.
- 19న బాలికలకు విద్యాప్రాముఖ్యత, ఉన్నత చదువులపై అవగాహన కల్పించాలి. విద్యార్థులు, తల్లిదండ్రులను పిలిపించి ఉన్నత విద్యాభ్యాసం కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై అవగాహన కల్పించాలి.పాఠశాలలో ఆటలకు సంబంధించిన పరికరాలను సమకూర్చడం. ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచడం.

గ్రూప్స్ 1 ప్రిలిమ్స్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలి

వానాకాలం పంటకు సమృద్ధిగా ఎరువులు,

విత్తనాలు అందుబాటులో ఉంచాలి

నకిలీ విత్తనాల విక్రయంపై కఠిన చర్యలు

ఇంటింటి సర్వే చేపట్టి మిషన్ భగీరథ త్రాగునీటి

సరఫరా స్థితిగతులపై నివేదిక రూపొందించాలి

వీసీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

వీసీలో పాల్గొన్న ఉమ్మడి జిల్లా కలెక్టర్‌లు

మహబూబ్‌నగర్ బ్యూరో, నాగర్‌కర్నూల్ ప్రతినిధి,వనపర్తి ప్రతినిధి,గద్వాల ప్రతినిధి జూన్ 06 ప్రభాతవార్త : జూన్ 9న జరగనున్న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్, ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ, త్రాగునీటి సరఫరాపై జిల్లా కలెక్టర్‌లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రవినాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌తో కలిసి ఈ విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ అధికారులు ఎటువంటి చిన్న తప్పిదాలు జరగకుండా, గతంలో నిర్వహించిన పరీక్షల అనుభవంతో జూన్ 9న ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 1. గం.ల వరకు నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా కట్టుదిట్టంగా ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. ప్రశ్నా పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూములను సన్నద్ధం చేయాలని, రేపు జిల్లాలకు ముఖ్యమైన సామాగ్రి, ప్రశ్నా పత్రాలు చేరుకుంటాయని, వాటిని భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్ర సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను పూర్తిస్థాయిలో మూసివేయాలని సీఎస్ సూచించారు. స్ట్రాంగ్ రూం నుండి పరీక్ష కేంద్రానికి ప్రశ్నా పత్రాలు, తిరిగి పరీక్షా కేంద్రం నుండి జవాబు పత్రాలు రిసెప్షన్ సెంటర్‌కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలీస్ బందోబస్తుతో తీసుకుని వెళ్లి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందజేయాలని, రిసెప్షన్ సెంటర్‌లో టిజిఎస్‌పిఎస్‌సి అధికారులకు అందజేయాలని ఆదేశించారు. వానాకాలం పంట సీజన్ ప్రారంభమవుతుందని రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు,ఎరువుల స్టాక్ మన రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని వాటి పంపిణీలో ఎక్కడా ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్‌లకు సిఎస్ సూచించారు. రాబోయే 20 నుంచి 25 రోజుల వ్యవధిలో చాలా వరకు రైతులు విత్తనాలు కొనుగోలు చేస్తారని, ఈ సమయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నకిలీ విత్తనాలను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నకిలీ విత్తనాలు ఎక్కడా విక్రయించకుండా చూడాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు ప్రభుత్వం గుర్తించిన లైసెన్స్ విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా బిల్లు రశీదు తీసుకోవాలని, సీల్డ్ ప్యాకెట్లను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని విస్తృతంగా ప్రచారం చేయాలని సీఎస్ సూచించారు. పత్తి విత్తనాలను రైతులకు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, రైతులకు అవసరమైన రకాల విత్తనాలు అందుబాటులో లేనిపక్షంలో త్వరితగతిన సదరు విత్తనాల స్టాక్ మార్కెట్‌లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, మంచి విత్తనాలు రైతులు వినియోగించాలని అన్నారు. నకిలీ విత్తనాల గురించి సమాచారం అందితే వెంటనే మీడియా ద్వారా రైతులను అప్రమత్తం చేయాలని, నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న వారిపై పిడి యాక్ట కింద కేసులను నమోదు చేయాలని, సదరు సమాచారాన్ని సైతం మీడియాకు ఎప్పటికప్పుడు అందించాలని సీఎస్ సూచించారు. వానాకాలం సాగులో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు నిపుణుల ద్వారా అందించేందుకు రైతునేస్తం కార్యక్రమం కింద రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన విడియో కాన్ఫరెన్స్ సిస్టం పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సిఎస్ అధికారులకు సూచించారు. త్రాగునీటి సరఫరాను జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి ఇంటికి సరిపడా త్రాగునీరు సకాలంలో సరఫరా అయ్యేందుకు అవసరమైన చర్యలు కట్టుదిట్టంగా తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాపై సర్వే నిర్వహించి నివేదికను సమర్పించాలని సిఎస్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటిని సందర్శించి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా స్థితి గతులను పరిశీలించి నివేదిక సమర్పించాలని సీఎస్ పేర్కొన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిందని, దీనిని క్షేత్రస్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేయాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ బట్ట సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సిఎస్ పేర్కొన్నారు. పాఠశాలలు పున: ప్రారంభానికి ముందే ప్రతి విద్యార్థికి స్కూలు యూనిఫామ్స్ కుట్టించి అందజేయాలని సీఎస్ ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ రాములు, జిల్లా రెవెన్యూ అధికారి కెవివి రవికుమార్, జిల్లా రెవెన్యూ అధికారి కెవివి రవికుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్, ఇంఛార్జి జిల్లా పంచాయతీ అధికారి రవింద్రనాథ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింహులు, మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర, మున్సిపల్ కమిషనర్‌లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీఎస్.శాంతికుమారి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 06 ప్రభాతవార్త: గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ, ఖరీఫ్ కార్యచరణ ప్రణాళిక, ఎరువులు, విత్తనాల లభ్యత, మిషన్ భగీరథ యొక్క ఇంటి సర్వే, పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ జిల్లాలో తీసుకున్న చర్యల గురించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి వివరించారు. జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించేందుకు అన్ని వసతులను సిద్ధం చేశామన్నారు. ప్రభుత్వం సూచనల మేరకు పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మౌళిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్, టాయిలెట్స్ తాగునీటి ఉండే విధంగా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 18 గ్రూప్-1 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, 5221 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో అభ్యర్థులకు కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పరీక్ష నిర్వహణలోకి ఈ మేరకు అభ్యర్థుల సంఖ్యను పరిగణలోకి తీసుకొని అందుకు అనుగుణంగా పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు, అక్కడ ఎలాంటి ఇబ్బందులు, పొరపాట్లు జరగకుండా పకడ్బందిగా, ప్రశాంతంగా పరీక్షలు రాసేలా అన్ని రకాల చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. అలాగే జిల్లా అధికార యంత్రాంగం లైజనింగ్, అసిస్టెంట్ లైజినింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండటంతో పాటు నిబంధనలన్ని ఖచ్చితంగా అమలయ్యేలా చూడాల్సిందిగా ఇప్పటికే వారికి సూచించామని కలెక్టర్ పేర్కొన్నారు. అభ్యర్థులు ఇబ్బందులు పడకుండా ముందుగానే అన్ని రకాల సదుపాయాలను, వసతులను చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికకు సంబంధించి ఎరువులు, విత్తన విక్రయ దుకాణాల్లో స్టాక్ నిల్వలో తేడా, ఇతర వివరాల నమోదులో లోటుపాట్లు కలిగిన దుకాణ డీలర్‌పై కేసు నమోదు సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా గల అన్ని ఎరువులు, విత్తన విక్రయ దుకాణాల్లో వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులతో కూడిన బృందాలు, నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు. నకిలీ, నాసిరకం విత్తనాలు, ఎరువుల కారణంగా ఎక్కడ కూడా ఏ ఒక్క రైతు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందిగా పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఈ మేరకు ప్రక్కా ప్రణాళికతో సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాతికుమారికి వివరించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుకు పాఠశాలల పున:ప్రారంభం జూన్ 12 నుంచి ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు అందించాలనే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

వనపర్తి ప్రతినిధి జూన్ 6 ప్రభాతవార్త: గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ, వానాకాలం పంట సాగుపై గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ వనపర్తి జిల్లాలో ఏర్పాటు చేసిన 17 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. బయోమెట్రిక్ హాజరు తీసుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు పరీక్ష కేంద్రంలో అనుమతించడం జరుగుతుంది. ఉదయం 9.30 నుంచి అభ్యర్థులకు బయోమెట్రిక్ హాజరు -మిగతా4లో..

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఉమ్మడి జిల్లా కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్లు ,అధికారులు

ఆరు సంవత్సరాల నుంచి 14 సంవత్సరాలు

గల ప్రతి విద్యార్థిని పాఠశాలలో చేర్పించాలి

కెటిదొడ్డి, జూన్ 06 ప్రభాతవార్త : ప్రొ॥ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం కెటిదొడ్డి మండల కేంద్రంలో పాఠశాల ఆవరణలో స్వయం సహాయక సంఘాల సభ్యులు గ్రామస్థాయి విలేజ్ ఆర్గనైజర్లచే ప్రతిజ్ఞ ర్యాలీ తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా బడిబాట కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని కెటిదొడ్డి మండల ఎంపిహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు వివరించారు.

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, 6 సంవత్సరాలు గల ప్రతి విద్యార్థిని పాఠశాలలో చేర్పించాలని, వారు డ్రాపౌట్ కాకుండా చూడాలని, 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాలు గల ఎవరూ బాల కార్మికులుగా ఉండరాదని సూచించారు. ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ఎంవి ఫౌండేషన్ కో ఆర్డినేటర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల చదువు భవితకు వెలుగు..

మాగనూరు, జూన్ 06 ప్రభాతవార్త : మండల కేంద్రలోని తగడబండ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దేశం ప్రతిజ్ఞ చేయించారు. బడిలో చేర్పించాల్సిందిగా చదువు ఆవశ్యకత గురించి విద్యార్థులకు, తల్లి దండ్రులకు మహిళా సంఘాల సభ్యులతో చర్చించడం జరిగింది. పిల్లలను బడిలో చేర్పించడం వలన వారి భవిష్యత్తు మారుతుందని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరెందర్ తెలిపారు. కార్యక్రమంలో ప్లకార్డుల ప్రదర్శన నిర్వహించి ర్యాలీ తీశారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ లక్ష్మినారాయణ,శ్వేతా మహిళా సంఘం సభ్యురాళ్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బడి బాట కార్యక్రమం విజయవంతం చేయండి

ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్ రెడ్డి

గద్వాల ప్రతినిధి జూన్ 6 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడిబాట కార్యక్రమం ద్వారా ఆరు నుండి 14 సంవత్సరాల వయసు గల బాల, బాలికలను బడిలో చేర్పించాలని పూడూర్ గ్రామంలో ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. గద్వాల మండలం పూడూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో జెడ్పి హై స్కూల్ హెడ్‌మాస్టర్ పరమేశ్వర్ రెడ్డి, ఏపీసీ చైర్మన్ శశికళ, ఎంపీటీసీ శంకర్ గౌడ్, ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్లు సుభాన్, గ్రామస్తులు చిన్నయ్య, అంగన్‌వాడీ టీచర్లు, పూర్వ విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొని ఇంటింటికి తిరిగి బడి ఈడు గల పిల్లలను బడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

సీడ్స్ విత్తనాలు అధిక ధరకు విక్రయిస్తే చర్యలు

అయిజ జూన్ 6 ప్రభాతవార్త: విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అలంపూర్ తాలూకా టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు నాగేశ్వరరావు హెచ్చరించారు. గురువారం పట్టణంలోని కొరమాండల్ దుకాణాన్ని ఆయన తనిఖీ చేశారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు ఒరిజినల్ రసీదులు తప్పనిసరిగా అందజేయాలని డీలర్లకు సూచించారు. రైతులకు నకిలీ విత్తనాలను అంటగడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు ఒరిజినల్ రసీదులు తప్పనిసరిగా అందజేయాలని యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో శంకర్ లాల్, హెడ్ కానిస్టేబుల్ అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

విత్తన దుకాణాలపై
టాస్క్ ఫోర్స్ టీం ఆకస్మిక తనిఖీలు

గద్వాల ప్రతినిధి జూన్ 6 ప్రభాతవార్త: గద్వాల ధరూర్ మండలంలోని వివిధ విత్తన దుకాణాలను రవాణా ఎజెన్సీలను గద్వాల డివిజన్ వ్యవసాయ శాఖ టాస్క్ ఫోర్స్ బృందం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని వ్యవసాయ శాఖాధికారి ప్రతాప్ కుమార్ తెలిపారు. బృందం సభ్యులు దుకాణంలో అమ్ముతున్న వివిధ రకాల పత్తి విత్తనాలను పరిశీలించారు. రైతులకు ఇచ్చే బిల్లులను, స్టాక్ రిజిస్టర్లను, స్టాక్ బోర్డును తనిఖీ చేయడం జరిగింది. రైతుల వద్ద వారికిచ్చే బిల్లులపై తప్పని సరిగా రైతు సంతకం తీసుకొనవలెనని చెప్పారు. అధిక ధరలకు విత్తనాలను అమ్మితే తగు చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగింది. అనంతరం గద్వాల్ మండలంలో వివిధ రవాణా ఏజెన్సీలను తనిఖీ చేశారు. వారికి ఎటు వంటి విత్తనము వచ్చిన తమకు సమాచారం ఇవ్వవలెనని సూచించారు. ఈ తనిఖీలలో వ్యవసాయశాఖాధికారి జనార్దన్, ఏఎస్ఓ వెంకటేశ్వర్‌రెడ్డి, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

ఇంటింటి బాట పట్టిన బడి పంతుళ్లు

ఉప్పునుంతల, జూన్ 06 ప్రభాతవార్త : బడి ఈడు కలిగి బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని ఇంటింటి కార్యక్రమంలో భాగంగా బడి పంతులు బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక బాలుర పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటి కార్యక్రమం చేపట్టి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులను ఒప్పించే పనుల్లో నిమగ్నమయ్యారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములుగా పాల్గొని లక్ష్యాన్ని పూర్తి చేసుకోవాలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్ట నరసింహారెడ్డి కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి సభ్యులు, మహిళా సమాఖ్య యువకులు, యువజన సంఘాలు, పూర్వ విద్యార్థుల భాగస్వామ్యంలో ఇంటింటి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని ఆ పాఠశాల హెచ్ఎం వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం కథ నరసింహారెడ్డితో పాటు కళాశాల ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

గద్వాల్ జూన్ 6 ప్రభాతవార్త:గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా అదనపు కలెక్టర్ పరీక్షల నోడల్ అధికారి అపూర్వ చౌహాన్ తెలిపారు. గురువారం తెలంగాణరాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లాలఅదనపు కలెక్టర్లు , అదనపు ఎస్పీలు,పోలీస్ నోడల్ అధికారులు రీజినల్ కోఆర్డినేటర్‌లు, జాయింట్ కస్టోడియన్ లతో జూన్ 9ననిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు సంబంధించిచేపట్టాల్సిన విధి విధానాలపట్ల ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. టిజిపిఎస్సి చైర్మన్ సూచనల మేరకు పరీక్షలకు హజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్తు, టాయిలెట్స్,త్రాగునీరు ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షలను పూర్తి పోలీసు బందోబస్తు మధ్య నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షలకు జిల్లాలో 14 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు

గ్రూప్ 1 పరీక్షలకు అన్నిఏర్పాట్లు పూర్తిచేయాలి అదనపు కలెక్టర్

ఆయన తెలిపారు. పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్‌గా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ విధులు నిర్వహిస్తున్నారని తెలుపుతూ, జిల్లాలో 5233మంది అభ్యర్థులు పరీక్షకు హజరవుతున్నాట్లు తెలియజేశారు. పరీక్షల పర్యవేక్షణకు ముగ్గురు రూట్ అధికారులను ,నలుగురు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను 14 మంది అబ్జర్వర్లను,14 మంది వివిధ శాఖల అధికారులను, 51 మందిఇతర అధికారులను నియమించి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ కార్యాలయం నుండి ఈవీడియో కాన్ఫరెన్సులో టిజిపిఎస్సి రీజినల్ కోఆర్డినేటర్ రామ్మోహన్ డిఎస్సి నరేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

విద్వేష రాజకీయాలు కూటమి గెలుపుకు కారణం

తెలంగాణ టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ దివాంజి అశోక్ రావు

అశోక్ రావు

ఆత్మకూర్ జూన్ 6 ప్రభాతవార్త :ఆంధ్రప్రదేశ్లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనురించినటువంటి విద్వేష రాజకీయాలే ఎన్డీఏ కూటమి గెలుపుకు కారణమయ్యాయని తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ దివాంజి అశోక్ రావు అన్నారు. గురువారం ఆత్మకూరులోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో తెలుగు దేశం పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికీ ప్రజలకు కనిపిస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్లో మాత్రం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షాలను వేధించడమే పనిగా పెట్టుకోవడం మూలంగానే అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభవానికి గురికావల్సి వచ్చిందని ఆయన అన్నారు. 25 సంవత్సరాలు క్రితమే హైదరాబాదులో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు చేపట్టినటువంటి ఐటీ రంగా అభివృద్ధి మూలంగానే ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో యువత ఉద్యోగ అవకాశాలు ఏర్పడ మూలంగానే సంతోషంగా జీవించగలుగుతున్నారని . ఆయన తెలిపారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం స్కిల్ డెవలప్మెంట్ విషయంలో నిరాహారమైన ఆరోపణలు మోపి తెలుగు దేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడుని అరెస్టు చేసి సరైన సాక్షాధారాలు చూపకపొవడం మూలంగానే రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా చంద్ర బాబు నాయుడుకు విశేష స్పందన లభించడం తద్వారానే అసెంబ్లీ ఎన్నికల్లో విజయాబావుట ఎగురవేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రస్తుతం పంచాయతీ ఎన్నికల్లో గాని సాధారణ ఎన్నికల్లో గాని ప్రముఖ పాత్ర పోషించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

చిన్న పిల్లలతో పని చేయిస్తే చట్టరిత్యా చర్యలు..

కెటిదొడ్డి మండల ఎంపిడిఓ రాములు నాయక్

కెటిదొడ్డి, జూన్ 06 ప్రభాతవార్త : మండల కేంద్రంలో గురువారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన కాటన్ సీడ్ ఆర్గనైజర్స్ సమావేశంలో ఎంపిడిఓ రాములునాయక్ పాల్గొన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో 6 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల పిల్లల జాబితా తీసుకుని ప్రతి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి బడికి తీసుకురావాలన్నారు. ముఖ్యంగా మండల కేంద్రంలోని ప్రతి గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు జూన్ నుండి అక్టోబర్ వరకు ప్రతి నెల గ్రామ రైతులు సీడ్ ఆర్గనైజర్లతో కలిసి పత్తి చేనులలో స్పెషల్ డ్రైవ్ తీర్మాణాలు చేస్తామన్నారు. 10నుండి 13 వరకు ప్రతిరోజు దండోరా నిర్వహిస్తామన్నారు. మండల వ్యవసాయ అధికారి మహాలక్ష్మి మాట్లాడుతూ మేము పత్తి రైతులతో ఎవరైతే ఉన్నారో వాళ్ల పత్తి చేనుల దగ్గరకు వెళ్లి చూస్తామని ఎవరైతే పిల్లలచే పని చేయిస్తారో వారిపై చర్యలు

ఆర్గనైజర్లతో సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ రాములునాయక్

సమావేశంలో పాల్గొన్న అధికారులు

తీసుకుంటామని అన్నారు. సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాటన్ సీడ్ ఆర్గనైజర్స్ మీరు విత్తనాలు ఇచ్చేటప్పుడు రైతులకు అవగాహన కల్పించాలని చిన్న పిల్లలతో పని చేయించము అనే వారికి విత్తనాలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా సీడ్ అసోసియేషన్ సభ్యుడు గొంగళ్ల విజయ్‌కుమార్ మాట్లాడుతూ మేము కూడా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామని ఎవరైనా రైతులు చిన్న పిల్లల్ని పత్తి చేనులో క్రాసింగ్ చేయిస్తే ఊరుకునేది లేదని బాలల హక్కులను కాపాడతామని అన్నారు. ఎంవి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ మాట్లాడుతూ జూన్ నెల నుండి 100 శాతం పిల్లలు హాజరయ్యే విధంగా అందరూ ప్రయత్నం చేయాలని కెటిదొడ్డి మండలాన్ని బాల కార్మిక రహిత మండలంగా చేయాలన్నారు. కార్యక్రమంలో కెటిదొడ్డి మండలంలోని సీడ్ ఆర్గనైజర్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓలు, ఎంవి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ఎం. సాయికుమార్, మండల కో ఆర్డినేటర్ ఎల్. కిరణ్‌కుమార్, మొబిలైజర్స్ ఉషారాణి, రాజేశ్వరి, రమేష్ పాల్గొన్నారు.

నీట్‌లో 341వ ర్యాంక్ సాధించిన హర్షితా శాలిని..

విద్యార్థినిని సన్మానించిన జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకుడు

నీట్ ర్యాంక్ సాధించిన విద్యార్థిని అభినందించిన జిల్లా కలెక్టర్

ఇటిక్యాల, జూన్ 06 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నీలపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రమేష్ ఆనందమ్మ దంపతుల కుమార్తె హర్షిత శాలిని నీట్ జాతీయ అర్హత పరీక్షలో 720 మార్కుకు గాను 665 మార్కులు సాధించి కేటగిరిలో జాతీయ స్థాయిలో 341వ ర్యాంకు సాధించింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు అశోక్ మాదిగ, నీలిపల్లి మోహన్న మాదిగ, అయిజ ఆంజనేయులు మాదిగ, కన్నా మాదిగ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్, బీఎస్పీ పార్టీ జిల్లా నాయకులు మాచర్ల ఏసురాజు, మోజేష్ తదితరులు గద్వాల పట్టణంలోని న్యూ హౌసింగ్ బోర్డులో గల ప్రభుత్వ ఉపాధ్యాయుడు రమేష్ నివాసానికి చేరుకుని వారి కుమార్తె హర్షిత శాలినిని శాలువాతో సన్మానించి అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ నీట్‌లో జాతీయ స్థాయిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థిని హర్షిత శాలిని డాక్టరు వృత్తిలో రాణించి భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి మహనీయులు కలలుకన్న సమాజానికి వైద్య రంగంలో సమాజ సేవచేస్తూ పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మంచి ర్యాంకు సాధించిన హర్షిత శాలినికి సూచించారు. అలాగే నీట్‌లో జాతీయ స్థాయిలో మంచి ర్యాంకు సాధించిన విద్యార్థిని హర్షిత శాలిని తల్లిదండ్రులతో కలిసి జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినిని అభినందించి వైద్య వృత్తిలో రాణించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థిని తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడు రమేష్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

జాతీయ స్థాయిలో మంచి ర్యాంకు సాధించిన విద్యార్థిని సన్మానించిన జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కూలీల ధర్నా

ఆత్మకూర్ జూన్ 6 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజు ధర్నా నిర్వహించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్నటువంటి ఉపాధి హామీ కూలీలకు సంబంధించిన సమస్యలు తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు గడిచిన ఆరు నెలలుగా ఉపాధి కూలీలు నిరాకాటంగా పనులు కొనసాగిస్తున్నప్పటికి కూలీలకు చెల్లించాల్సిన డబ్బులు మాత్రం వారి ఖాతాలో జమ చేయకుండా కూలీల జీవితాలతో అధికారులు చెలగాటమాడుతున్నారని ఆయన తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ఉపాధి హామీ కూలీలకు సంబంధించి పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించడమే కాకుండా కూలీలకు అవసరమైనటువంటి పలుకు పారా తట్టా వంటి పనిముట్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని లేనిపక్షంలో కూలీలు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన పది సంవత్సరాలుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు పథకం ప్రకారం కూలీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఉపాధి కూలీల సపమస్యలు తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో తమ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లుగా ఆయన హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయు రాష్ట్ర నాయకులు హనుమంతు, రాజు, సుజాత, శశికళ తదితరులతో పాటుగా పలువురు ఉపాధి కూలీలు పాల్గొన్నారు అనంతరం ఆత్మకూరు ఏపీఓకు సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు.

ఆత్మకూరులోని ఏంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఉపాధి కూలీలు

కొండేరులో గ్రామ సంఘాల ఆడిట్

ఇటిక్యాల, జూన్ 06 ప్రభాతవార్త : మండల పరిధిలోని కొండేరు గ్రామంలో గల గ్రామ చిన్న సంఘాల నిర్వహణపై సెర్ప్ సీఈఓ ఆదేశాల మేరకు గురువారం క్లస్టర్ సిసి బీచుపల్లి మహిళ స్వయం సహాయక సంఘాల అంతర్గత ఆడిట్ నిర్వహించారు. గ్రామంలో గల చిన్న సంఘాల నిర్వహణ సంఘాల ద్వారా మహిళలు బలోపేతం వంటి కార్యనిర్వహణ అంశాలపై ఆడిట్ చేపట్టారు. ఈ ఆడిట్‌లో జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి పద్మమ్మ, కొండేరు గ్రామ సంఘం మహిళలు, గ్రామ వివోఏ గోవిందమ్మ, శేఖర్ పాల్గొన్నారు.

బడి బాటను విజయవంతం చేయండి

ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్ రెడ్డి

గద్వాల ప్రతినిధి జూన్ 6 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడిబాట కార్యక్రమం ద్వారా ఆరు నుండి 14 సంవత్సరాల వయసు గల బాల, బాలికలను బడిలో చేర్పించాలని పూడూర్ గ్రామంలో ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. గద్వాల మండలం పూడూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో జెడ్పి హై స్కూల్ హెడ్‌మాస్టర్ పరమేశ్వర్ రెడ్డి, ఏపీసీ చైర్మన్ శశికళ, ఎంపీటీసీ శంకర్ గౌడ్, ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్లు సుభాన్, గ్రామస్తులు చిన్నయ్య, అంగన్‌వాడీ టీచర్లు, పూర్వ విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొని ఇంటింటికి తిరిగి బడి ఈడు గల పిల్లలను బడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

ఉప్పునుంతలలో పిడుగుపాటుకు ఎద్దు మృతి

ఉప్పునుంతల, జూన్ 06 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామానికి చెందిన సూరం రాజేందర్‌రెడ్డికి చెందిన 60 వేల విలువ గల ఎద్దు గురువారం తెల్లవారుజామున పిడుగుపాటుకు మృతి చెందింది. వేకువజామున ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి తోడుగా పిడుగు పడడంతో వ్యవసాయ పొలంలో చనిపోయింది. దీని విలువ దాదాపు రూ.60వేల వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు.

ముగిసిన రత్నగిరి అంబలి, చలివేంద్ర కేంద్రం

కొల్లాపూర్, జూన్ 06 ప్రభాతవార్త : వేసవి తాపానికి అలిసిన పేదలకు ఉచితంగా చల్లటి తాగునీరు, అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేసిన రత్నగిరి ఫౌండేషన్ అంబలి చలివేంద్ర కేంద్రాలను నిలిపి వేసినట్లు రత్నగిరి ఫౌండేషన్ అంబలి చలివేంద్ర కేంద్రాలను నిలిపివేసినట్లు రత్నగిరి ఫౌండషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ అన్నారు. గురువారం కొల్లాపూర్ పట్టణంలో రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తాగునీటి అంబలి కేంద్రాలను నిలిపివేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఏప్రిల్‌లో ఉగాది పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుచే చలివేంద్రాన్ని ప్రారంభింపజేసి అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతోత్సవాన్ని పురస్కరించుకుని అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, గత రెండు నెలలుగా విజయవంతంగా నిర్వహించి పేదల దాహార్తిని తీర్చడం జరిగిందని ఆయన అన్నారు. మండుటెండల్లో వచ్చే ప్రజల దాహార్తి, ఆకలి తీర్చేందుకు మంచినీరు, అంబలిని ఏర్పాటు చేయడం జరిగిందని దీనిద్వారా ప్రతిరోజు 800ల మందికి పైగా అంబలి త్రాగేవారని దీనిద్వారా రత్నగిరి ఫౌండేషన్ ప్రజల మన్ననలను పొందిందని దీని ఏర్పాటుకు సహకరించిన మంత్రి జూపల్లి కృష్ణారావుకి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ యువ నాయకులు జూపల్లి అరుణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నిర్వహణ సభ్యులు సందీప్, దాసరి సాయికుమార్ యాదవ్, సురేష్, సాయిచరణ్‌రెడ్డి, రాఘవేంద్ర, గణేష్ పాల్గొన్నారు.

విద్యార్థులను సన్మానించిన ఎంఎల్‌ఏ

వనపర్తి ప్రతినిధి జూన్ 6 ప్రభాతవార్త : ఇటీవల నిర్వహించిన నీట్, పాలిసెట్ పోటీ పరీక్షల లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సన్మానించారు విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థి దశలోనే భవిష్యత్తు కోసం సన్మార్గాలను పెంచుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు ఈ సందర్భంగా బుద్దారం సోషల్ వెల్ఫర్ స్కూల్లో విద్యనభ్యసిస్తున్న పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి, గ్రామానికి చెందిన ప్రహర్షను, పాలీసెట్ లో ర్యాంకులు సాధించిన, మణిచరణ్, శ్రీరామ్య, వర్షిణి లను గురువారం శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెబ్బేరు మండల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నీట్‌లో ప్రతిభను కనపర్చిన వీపనగండ్ల విద్యార్థులు

వీపనగండ్ల జూన్ 6 ప్రభాతవార్త: వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన ముగ్గురు విద్యార్థులు నీట్ పరీక్ష ఫలితాల్లో తమ ప్రతిభను కనబరిచి మెడికల్‌కు ఎంపిక అయినట్లు వారి తల్లిదండ్రులు బుధవారం నాడు తెలిపారు. వీపనగండ్ల గ్రామానికి చెందిన జొల్లు గంగన్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు కుమారుడు అచల్ 720 మార్కులు గాను 645 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా ముదిగొండ గోపి కుమార్తె అచల 44 మార్కులు వచ్చినట్లు ఆయన తెలిపారు. మేడిపల్లి నాగేశ్వర్ రెడ్డి కూతురు యామిని కి 568 మార్కులు వచ్చినట్లు వారు తెలిపారు. ఈ నీట్ పరీక్షలో వచ్చిన మార్కులు ఆధారంగానే ఎంబిబిఎస్‌లో సీటు రావడానికి అవకాశం ఉంటుందని వారు ఈ సందర్భంగా తెలిపారు. వారి పిల్లలు నీట్‌లో ప్రతిభ కనబరిచినందుకు వారు సంతోషం వ్యక్తం చేశారు.

బడిబాట కార్యక్రమంపై అవగాహన..

ఉమ్మడి మండల ఏంఈఓ శ్రీనివాస్ గౌడ్

రేవల్లి జూన్ 6 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాయం నందు ఈనెల 6వ తేదీ నుండి నిర్వహించబేయే 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన బడిబాట కార్యక్రమం పై మండల స్థాయి అదికారులు ఎంపీడీఓ , ఎంపీఈఓ , ఎంఈఓ వారి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ ప్రణాళిక ప్రకారం జూన్ 6 తేదీ నుండి 19వ తేదీవరకు ప్రతి రోజు గ్రామం నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలాగే అంగాన్వాడీ టీచర్స్, అమ్మ పాఠశాల కమిటీ చైర్మన్ లు కలిసి ప్రతి ఇంటిని సంర్శించి బడి ఈడు పిల్లలను అందరిని బడిలో చేరేవిధంగా తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న అన్ని రకాల వసతులు అనగా పుస్తకాలు, నోట్ బుక్స్ , యూనిఫామ్, మధ్యాహ్న భోజనం మొదలైన అంశాలను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, అన్ని ప్రాథమిక ఉన్నత, అంగన్వాడీ టీచర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌లు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదానం

వనపర్తి ప్రతినిధి జూన్ 6 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా ప్రభుత్వ బ్లడ్ సెంటర్లో రక్త నిల్వలు తక్కువగా ఉన్నయని నేస్తాం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వడంతో, స్పందించిన పెద్దకొత్తపల్లి మండలం మారేడు దీన్నే గ్రామానికి చెందిన నాలుగురు యువకులు 1.ఎ. బాలారాజు 2.బి. శివ 3, నాగేంద్రం.4.జే. తిరుపతయ్య వనపర్తి జిల్లా ప్రభుత్వ బ్లడ్ సెంటర్లో స్వచ్ఛందంగా రక్తదాన చేశారు. ఆపద సమయంలో గర్భిణీ స్త్రీలకు, ప్రమాదంలో గాయపడిన ప్రతిరోజు రక్తం అత్యవసరంగా నిండి ఆరోగ్య వంతులైనా యువకులు స్ఫుర్తిగా తీసుకుని 18 సంవత్సరాలు నిండి ఆరోగ్య వంతులైనా యువకులు రక్తదానం చేయలని నేస్తం ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ యాదవన కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేస్తం ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ యాదవ్, ఫౌండేషన్ సభ్యులు పవన్ భవ్య ల్యాబ్ భాస్కర్ ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, మహిముద్ద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ లా గ్రాడ్యుయేట్స్ నుంచి దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్6, ప్రభాతవార్త : 2024-25 విద్యా సంవత్సరానికి ఉమ్మడి జిల్లా పరిధిలోని షెడ్యుల్డ్ కులాల (ఎస్సీ) న్యాయశాస్త్ర పట్టభద్రుల నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరంలో న్యాయ పాలనలో శిక్షణ పొందేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి అధికారి పాండు తెలిపారు. శిక్షణ సమయంలో ప్రతి నెలా రూ.3వేల చొప్పున మూడు సంవత్సరాల పాటు వేతనం, పుస్తకాలు, ఫర్నీచర్ కొనుగోలుకు మొదటి యేడాది రూ.50వేలు చెల్లించనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులకు బార్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లిస్తామని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు 8సీట్లు కేటాయించడమైందన్నారు. దరఖాస్తులు దారులు తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2లక్షలోపు ఉండాలని, అర్హత ఉన్న అభ్యర్థులు ఈనెల 7నుంచి జూలై 7వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే...

కల్వకుర్తిటౌన్, జూన్ 06 ప్రభాతవార్త: వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన కృష్ణవేణి పిడుగుపాటుకు గురై మృతి చెందినది. అదే విధంగా పిడుగు పాటు ప్రమాదంలో గాయపడిన కృష్ణయ్య, ఈదమ్మలను చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రమాదంలో గాయపడిన కృష్ణయ్య, ఈదమ్మలను పరామర్శించి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. అదే విధంగా ప్రమాదంలో మృతి చెందిన కృష్ణవేణి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. అదే విధంగా కడ్తాల్ వద్ద మృతి చెందిన యువకులు శివ, శివల మృతదేహాలను కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రిలో పరిశీలించి మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి నిందితులకు శిక్ష పడేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట పలువురు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించండి:ఎంఈఓ

పాన్‌గల్ జూన్ 6 ప్రభాతవార్త : బడిఈడు పిల్లలను బడిలో చేర్పించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని దావాజిపల్లి, దావాజీఎల్లి తండాలో ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి గడపను తట్టి బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. అనంతరం గ్రామసమీపంలో ఉపాధిహామీ పనులు చేస్తున్న పని ప్రదేశానికి సందర్శించి ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు మధ్యాహ్నం భోజనం , ఏకరూప దుస్తులు, కావలసిన పాఠ్యపుస్తకాలను ఉచితంగా ఇవ్వనున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎమ్ భద్రు, మాజీ సర్పంచ్ వెంకటయ్య, ఉపాధ్యాయులు లక్ష్మణ్ గౌడ్,రాములు, ఆస్మనాజ్, సిఆర్పీలు గోవింద్, భార్గవి, రమాదేవి, ఐఆర్పీసంతోష్, అంగన్వాడీలు పాల్గొన్నారు.

రైతులు అధిక దిగుబడులు వచ్చే విధంగా చొరవ తీసుకోవాలి..!

- లాభసాటి వ్యవసాయం చేసే విధంగా రైతులను అవగాహన కల్పించాలి..!
- 3వ స్థాయి సంఘ సమావేశంలో వ్యవసాయ అనుబంధ శాఖల పై చర్చ..!
- జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోక్ నాథ్ రెడ్డి

జడ్పిసమావేశ మందిరంలో సమావేశంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోక్‌నాథ్‌రెడ్డి

వనపర్తి ప్రతినిధి జూన్ 6 ప్రభాతవార్త : రైతులు అధిక దిగుబడులు సాధించి లాభసాటి వ్యవసాయం చేసే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోక్ నాథ్ రెడ్డి సూచించారు. గురువారం జడ్పి సమావేశ మందిరంలో జరిగిన 3,4వ స్థాయి సంఘం సమావేశాలకు జడ్పిచైర్మన్ అధ్యక్షత వహించారు.3వ స్థాయి సంఘ సమావేశంలో వ్యవసాయ అనుబంధ శాఖల పై చర్చ జరుగగా నాల్గవ స్థాయి సంఘ సమావేశంలో విద్యా వైద్యం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో చాలా సారవంతమైన భూములు, వ్యవసాయానికి అనువైన వాతావరణం ఉంటుందని దీనిని సద్వినియోగం చేసుకొని రైతులు అదిక దిగుబడితో పాటు లాభసాటి వ్యవసాయం చేసే విధంగా రైతులను అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అదికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో వ్యవసాయం చేసే రైతులు కనుమరుగు అయ్యే ప్రమాదం ఉందని, దీనిని అధిగమించడానికి విద్యార్థులను క్షేత్రస్థాయిలో వ్యవసాయం పై అవగాహన కల్పించాలన్నారు. వచ్చేతరం యువత వ్యవసాయాన్ని ఆధునిక సాంకేతికతతో లాభసాటి వ్యవసాయం చేసే విధంగా ఇప్పటి నుంచే చొరవ తీసుకోవాలని సూచించారు. పామాయిల్, పప్పుధాన్యాలు, కూరగాయలు వంటి పంటల వైపు రైతులను మళ్లించాలని అందుకు రైతు వెదికలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వరి కొయ్యాలను కాల్చకుండ సేంద్రియ ఎరువులు తయారు చేసుకోవాలని సూచించారు. భూసారం పెంచి, ఆదునిక సాంకేతికతతో వ్యవసాయ ఉత్పత్తులలో దేశం స్వయం సమృద్ధి సాధించే విధంగా వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. రైతులు వ్యవసాయ రుణాలు రెన్యువల్ చేసుకోకుంటే 11 నుండి 12 శాతం వడ్డీ వేస్తారిని దానితోపాటు సిబిల్ స్కోర్ పడిపోయి బిడ్డల చదువులకు సైతం బ్యాంకులు రుణాలు ఇవ్వరని అన్నారు. అందువల్ల వ్యవసాయ రుణాలు రెన్యువల్ చేయించాలని ఇందుకు బ్యాంకులు సైతం ముందుకు వచ్చి వడ్డీ తీసుకొని రుణాలు రెన్యువల్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు పంటల బీమా పై రైతులకు అవగాహన కల్పించి అన్ని పంటలకు భీమా చేయించాలని తెలిపారు. వనపర్తిలో కూరగాయలు నర్సరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేవిధంగా వచ్చే హరిత కొరకు సన్నద్ధం కావాలని సూచించారు. అధికారులు తమ వద్ద ఉన్న వనరులతో రైతులకు మేలు చేయాలని సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. జడ్పి సి.ఈ.ఒ యాదయ్య, జడ్పి వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, పెద్దమందడి జడ్పిటీసి రఘుపతి రెడ్డి, ఆత్మకూరు జడ్పిటిసి శివరంజని, జిల్లా వ్యవసాయ అదికారి డి. చంద్రశేఖర్, ఉద్యాన వన జిల్లా వ్యవసాయ అధికారి సురేష్, మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, పశు సంవర్ధక శాఖ అధికారి కే. వెంకటేశ్వర రెడ్డి, భూగర్భజలాలు అధికారి మోహన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ అమోల్ పవార్ తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలి

మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 06 ప్రభాతవార్త : బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండేటట్లు చూడాలని డీఈఓ రవిందర్ అన్నారు. బడిబాట ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా నవాబ్‌పేట మండలం ఇప్పటూర్ గ్రామం, మహబూబ్‌నగర్ గ్రామీణ మండలం ఫతేపూర్ గ్రామాల్లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట ర్యాలీ బడిబాట ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంబంధిత అంగన్‌వాడి టీచర్లు, అమ్మ ఆదర్శ పాఠశాలల ఛైర్‌పర్సన్‌లు, గ్రామ పెద్దలు గ్రామ యువకులు అందరి సహకారంతో ప్రజా ప్రతినిధుల సహకారంతో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా కృషి చేయాలని తెలిపారు. బడిబాట కార్యక్రమాలను ప్రోత్సహించే విధంగా తయారు చేసిన కరపత్రాలను పోస్టర్లను ఈ సందర్భంగా డీఈఓ ఆవిష్కరించారు. 19వ తారీఖు వరకు నిర్వహించబడనున్న బడిబాట కార్యక్రమంలో ఆవాస ప్రాంతంలో ఉన్న బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరేటట్లుగా ప్రతిఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఇంతవరకు పాఠశాలలో ఎన్‌రోల్ కానటువంటి విద్యార్థులను, బడి మధ్యలో మానేసినటువంటి విద్యార్థులను గుర్తించి వారందరిని కూడా పాఠశాలల్లో చేర్పించేటట్లు హెడ్మాస్టర్లు కృషి చేయాలని సూచించారు. పాఠశాల ప్రారంభ దినోత్సవం జూన్ 12న విద్యార్థులందరికీ ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోటు పుస్తకాలు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ఇచ్చేటట్లుగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జూన్ 12న 100% అటెండెన్స్ నమోదు అయ్యేటట్లు విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రోత్సహించాలని తెలిపారు. ఈసారి గత విద్యా సంవత్సరం కంటే కూడా ఎక్కువ మంది విద్యార్థులు పాఠశాలలో చేరేటట్లుగా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, సీఎంఒ డా. బాలుయాదవ్ బైకాని, ఎంఎన్ఓ నాగ్యనాయక్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, వెంకటమ్మ, నర్సింహులు, మహేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న డీఈఓ రవిందర్

బడిబాట కార్యక్రమంలో డీఈఓ రవిందర్

వీపనగండ్ల మత్స్య పారిశ్రామిక శాఖ సొసైటీకి ఎన్నికలు

వీపనగండ్ల జూన్ 6 ప్రభాతవార్త : వీపనగండ్ల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సొసైటీకి బుధవారం నాడు సొసైటీ ఎన్నికలు నిర్వహించారు అయితే ఈ వీపనగండ్ల సొసైటీలో మూడు గ్రామాలు ఉన్నాయి అయితే ఈ గ్రామాల కల్వరాల గోపాల్ దీన్నే వీపనగండ్ల కలిపి మత్స్యశాఖ సభ్యులు మొత్తం 250 మంది ఉండగా వీరిలో తొమ్మిది మంది డైరెక్టర్లకు గాను పదిమంది పోటీలో నిలవడంతో జరిగింది వారందరికి ఎన్నికలు బుధవారం నాడు నిర్వహించారు ఇందులో ఏడుగురు పురుషులు ఇద్దరు స్త్రీలు ఇందులో డైరెక్టర్లుగా ఉంటారు అయితే ఇద్దరు స్త్రీలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారి శ్రీనివాసులు తెలిపారు. మిగతా ఎనిమిది మందికి ఎన్నికలు నిర్వహించగా అందులో 9 మంది డైరెక్టర్లకు ఈ క్రింది విధంగా ఓట్లు పడడం జరిగిందని వారు తెలిపారు. 1.నక్క వెంకటస్వామి 206 2. సి ఈదన్న 205 3.నరసింహ అనుకలి 195 4.సిహెచ్ సాయిబాబా 183 5. సగనమోని వెంకటస్వామి అలియాస్ వైయస్ 178 6. ఆర్ మౌలాలి 106 7.ఎన్ కుర్మయ్య 90 8. ఆర్ గోపాల్ 52 వీరికి ఓట్లు నిర్వహించగా ఎస్ గంగమ్మ ఆర్ బుడ్డమ్మ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని వారు తెలిపారు ఈ సొసైటీ సభ్యులు గోపాల్దిన్నె రిజర్వాయర్లో చేపల వేల చేయడం జరుగుతుందని వారు తెలిపారు మిగతా అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు కార్యదర్శి పదవులను గురువారం నాడు గెలిచిన డైరెక్టర్లు 9 మంది ఎన్నుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. మిగతవారు డైరెక్టర్‌గా కొనసాగుతారని అన్నారు.

వీపనగండ్ల మత్స్యశాఖ సొసైటీ జరుగుతున్న ఎన్నికలు

ఘనంగా బడి బాట కార్యక్రమం

కల్వకుర్తిరూరల్, జూన్ 06 ప్రభాతవార్త: కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామ ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్యగౌడ్ అధ్యక్షతన బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమ్మ ఆదర్శ కమిటీ, యూత్ కమిటీ, విద్యా కమిటీ, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కమిటీ, విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పంజుగుల పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులందరు కూడా సహకరించి గ్రామంలోని పాఠశాలను కాపాడుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలో పర్యటించి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలలో అత్యధునిక పద్ధతిలో బోధన అందిస్తున్నామని, మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ అధ్యక్షులు దారమోని గణేష్, అమ్మ ఆదర్శ సంఘం అధ్యక్షురాలు స్రవంతి, ప్రభాకర్, ఉపాధ్యాయులు కృష్ణయ్య, పాండయ్య, తిరుపతమ్మ, అంగన్‌వాడీ టీచర్లు అలివేల, కళావతి, శ్రీవాణి, షబ్బీర్, బాలరాజు తదితరులు ఉన్నారు.

పాఠశాల ఆవరణలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

బీచుపల్లి రెసిడెన్షియల్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఇటిక్యాల, జూన్ 06 ప్రభాతవార్త : మండల పరిధిలోని బీచుపల్లి రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో 2004 పదవ తరగతికి సంబంధించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కీ॥శే॥ డా. మహేష్ జ్ఞాపకార్థం పాఠశాలలో ఫ్రిజ్, ప్రొజెక్టర్, ఇన్వర్టర్ పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో ఉన్న విద్యకు ప్రస్తుతం కొనసాగుతున్న విద్యకు చాలా మార్పులు ఉన్నాయని ఇప్పుడు ప్రతిదీ కంప్యూటర్‌తో కూడుకున్న విద్య కావడం అలాగే విద్యార్థులు కంప్యూటర్ యుగం వల్ల ఎంతో భవిష్యత్తు ఉందని అందుకు పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇన్వర్టర్, ప్రొజెక్టర్, ఫ్రిజ్‌ను విద్యార్థుల ఆరోగ్య అవసరాల కోసం అందించడం జరిగిందన్నారు. విద్యార్థులు రాబోయే తరానికి కాబోయే యువతరానికి ఆదర్శంగా ఉండాలన్నారు. సమావేశానికి పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, 2004లో ప్రిన్సిపాల్‌గా ఉన్న దేవానందం, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది, పూర్వపు విద్యార్థులు ఇతరులు ఉన్నారు.

బీచుపల్లి గురుకుల పాఠశాలలో 2004 విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

శ్రీ కురుమన్న కొండకు భక్తుల తాకిడి

చిన్నచింతకుంట, జూన్ 06 ప్రభాతవార్త : పల్లె ప్రజల ఆరాధ్య దైవం పాలమూరు తిరుపతిగా పేరు గాంచిన శ్రీ కురుమూర్తి స్వామి కొండకు భక్తులు భారీగా తరలివచ్చి దర్శించుకున్నారు. గురువారం అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి ఆటోలు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలపై శ్రీ కురుమన్న కొండకు చేరుకున్నారు. కొండ దిగువ నుంచి స్వామివారి సన్నిధి వరకు క్యూలైన్‌లో బారులు తీరి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ లక్ష్మీదేవి అమ్మవార్లను దర్శించుకున్నారు. స్వామి వారి పాదుకలను తాకి భక్తులు పునీతులయ్యారు. భక్తుల గోవింద నామస్మరణతో కురుమతి గిరులు పులకించాయి.

7న గద్వాల పట్టణంలో రెండు గంటల విద్యుత్ సరఫరా నిలిపివేత

గద్వాల ప్రతినిధి జూన్ 6 ప్రభాతవార్త : 7న శుక్రవారం డ్యామ్ రోడ్ లో ఉన్నటువంటి విద్యుత్ సబ్ స్టేషన్లో మరమత్తులు కారణంగా ఉదయం 6 : 30 గంటల నుండి 08 : 30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. గంజిపేట, కొత్త బస్ స్టాండ్, సుంకులమ్మ మెట్టు, రాజవీధి, శేరెల్లి వీధి, గంధీ చౌక్, ఓల్డ్ వెజిటబుల్ మార్కెట్, రామ్ నగర్, బీసీ కాలనీ, వేద నగర్, మొమీన్ మళ్ళా, రాగ వేంద్ర కాలనీ, కుంట వీధి, చాపల మార్కెట్ ఏరియా, ధౌదేరపల్లి, పిల్లిగుండ్ల అయిజ రోడ్డు ఏరియా లలో విద్యుత్ సప్లై ఉండదు అని తెలియపరుస్తునాము. గద్వాల పట్టణానికి సంబంధించిన విద్యుత్ వినియోగదారులు అందరు కూడా సహకరించగలరని విద్యుత్ శాఖాధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

రైతులకు అందుబాటులో ఎరువులు

వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి

లింగాల, జూన్ 06 ప్రభాతవార్త : వానాకాలంలో రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని అంబట్‌పల్లి గ్రామంలో దుకాణాల్లో నిల్వ ఉంచిన ఎరువులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎరువులను పిఓసి యంత్రం ద్వారానే అమ్మకాలు చేయాలని సూచించరు. ఎరువుల కోసం రైతులు ఆధార్‌కార్డు తీసుకెళ్లాలని కోరారు.

తాటిపర్తిలో ఉపాధ్యాయుల బడిబాట..!!

భూత్పూర్, జూన్ 6, ప్రభాతవార్త : భూత్పూర్ మండలం తాటిపర్తిలో గురువారం ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బడి ఈడు పిల్లల్ని బడి బయట కాకుండా బడిలో చేర్పించేందుకు ఇంటింటికి వెళ్లి విద్యార్థుల తల్లితండ్రుల్ని ఒప్పించి వారి పిల్లల్ని బడిలో చేర్పించేందుకు ర్యాలీ నిర్వహిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం సంగీత,ఎంపిటీసీ పుల్లయ్య,సీఆర్పి ఇక్రమ్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలకు యూనిఫామ్స్ అందజేసిన ఎంఈఓ

కెటిదొడ్డి, జూన్ 06 ప్రభాతవార్త : ధరూర్ మండల కేంద్రంలో ఎమ్మార్సీఎస్ భవనంలో గురువారం మండల పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు 2024,2025 సంవత్సరానికి విద్యార్థుల యూనిఫామ్స్ మండల విద్యాధికారి సురేష్ అందజేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రధానోపాధ్యాయులు పాగుంటన్న, కెన్డే, రాముడు, మహేష్, రాజు, ఎంపిఎమ్ గోపాల్, సిసిలు, ఆర్‌పిలు, బి. శివరాజ్ పాల్గొన్నారు.

తిరుమలయ్య గుట్ట దగ్గర అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే...

వనపర్తి ప్రతినిధి జూన్ 6 ప్రభాతవార్త : గురువారం అమావాస్యను పురస్కరించుకొని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తిరుమలయ్య గుట్ట ఆంజనేయ స్వామి వారికి నైవేద్యాన్ని సమర్పించారు. పెద్దగూడెం గ్రామస్తులు విష్ణువర్ధన్ రెడ్డి, సునీత కుటుంబం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే స్వామివారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

అనంతరం తిరుమలయ్య గుట్ట పైన ఉన్న వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టారు. ప్రతి అమావాస్యకు తిరుమలయ్య గుట్ట వద్ద ఉన్న ఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం , భజనలు, కోలాటాలు, బొడ్డెమ్మలు జరుగుతూ ఉంటాయని భక్తి భావాన్ని పెంపొందించుకునేందుకు గ్రామాలలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్దగూడెం గ్రామస్తులు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్నికల కోడ్.. యధావిధిగా ప్రభుత్వ కార్యక్రమాలు

ఉప్పునుంతల, జూన్ 06 ప్రభాతవార్త : ఎన్నికల కోడ్ ముగిసిపోవడంతో నేటితో మండలంలో ప్రభుత్వ కార్యక్రమాలు యధావిధిగా కొనసాగనున్నాయి. సార్వత్రిక ఎన్నికలకు కేంద్ర ఎన్నికల కమిషన్ మార్చి 16న నోటిఫికేషన్ విడుదల చేసింది. నాటినుంచి జూన్ 6తో ఎన్నికల కోడ్ అమలులో ఉండగా గురువారం నాటితో ఆ ఎన్నికల కోడ్ ముగిసిపోవడంతో నేటివరకు నిలిచి పోయిన ప్రభుత్వ కార్యక్రమాలను యధావిధిగా నిర్వహించనున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా ఇటీవల మండల సమావేశంలో చేయాల్సిన పలు తీర్మాణాలను వాయిదా వేయాల్సి వచ్చింది. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జాప్యం చోటు చేసుకుంది. ఈ వేసవిలో ఉపాధ్యాయులకు బదిలీలు పదోన్నతులు ఉంటాయని ఆశించారు. కానీ ఎన్నికల కోడ్ వల్ల నిన్నటి వరకు ఆ ప్రక్రియ ముందుకు సాగలేదు. కోడ్ ముగిసిపోవడంతో మండలంలో ఆయా గ్రామాల పాఠశాలలో దీర్ఘకాలికంగా పని చేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారు. ఉపాధ్యాయుల బదిలీలను, పదోన్నతులను నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టింది. జూన్ 6నుంచి ప్రారంభమై ప్రొ॥ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

డాక్టరుగా పేదలకు సేవలందించాలి

నీట్ ర్యాంకర్ శంకర్‌కు అభినందన

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 06 ప్రభాతవార్త : జడ్చర్ల ప్రభుత్వ కో ఎడ్యుకేషన్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ బైపిసి గ్రూప్‌తో చదివిన కళాశాల విద్యార్థి ముడావత్ శంకర్ 2024 సంవత్సరంలో జరిగిన నీట్ పరీక్షా ఫలితాలలో 720 మార్కులకు గాను 560 మార్కులతో పాటు తెలంగాణా రాష్ట్ర కేటగిరిలో 1198 ర్యాంక్ సాధించాడు. మహబూబ్‌నగర్ ఇంటర్ విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్, జడ్చర్ల జూనియర్ కళాశాల (కో ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్) ఉమామహేశ్వర్,

అధ్యాపకులు విద్యార్థి ముడావత్ శంకర్‌ను ఘనంగా సన్మానిస్తూ అభినందించారు. కాబోయే డాక్టర్‌గా మంచి భవిష్యత్తు ఉంటుందని శంకర్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో వైద్య వృత్తిలో స్థిరపడి పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఇంటర్ విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్, కళాశా ప్రిన్సిపాల్ జి. ఉమామహేశ్వర్, అధ్యాపకులు ఇ.జె మోజెస్, మాచర్ల రామకృష్ణగౌడ్, యం. రఘురాం, కరణం రాజు, సురెందర్‌గౌడ్, ముదిరాజ్ నాగరాజు పాల్గొన్నారు.

మూల్యాంకనంలో దోషాలను నియంత్రించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

ఎగ్జామినర్లను సంప్రదించాలని తెలిపారు. మూల్యాంకనం సిబ్బంది క్యాంపు వేళలను ఖచ్చితంగా పాటించాలని ఉదయం 10 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు ఉదయం 15 పేపర్లు, మధ్యాహ్నం 15 పేపర్లు మదింపు చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సిబ్బంది తమ తమసెల్ ఫోన్లను చీఫ్ ఎగ్జామినర్ల వద్ద ఉంచాలని, మూల్యాంకన సమయంలో సెల్‌ఫోన్లలో మాట్లాడరాదని సూచించారు. అనధికార వ్యక్తులు క్యాంపులో తిరగరాదని, సిబ్బంది అందరు తప్పనిసరిగా ఐడెంటిటీ కార్డులు ధరించాలని సూచించారు. ఆయా జిల్లాలో మూల్యాంకన సిబ్బందిని తప్పక రిలీవ్ చేసేలా జిల్లా అధికారులు, కళాశాలలకు తగు ఆదేశాలు జారీ చేయాలని, బోర్డు ద్వారా నియామకం అయి, రిలీవ్ చేయని కళాశాలలకు నోటీసులు జారీ చేసి పెనాల్టీలు విధించడం జరుగుతుందని, ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాళ్లు అధ్యాపకులను సకాలంలో మూల్యాంకన కేంద్రానికి పంపించాలని సూచించారు. ఈ సమావేశంలో చీఫ్ కోడింగ్ అధికారి రాజేశ్వర్‌రావు, ప్రిన్సిపాళ్లు భగవంతచారి, ఉమామహేశ్వర్, అధ్యాపకులు రవిందర్, ఏసీఓలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన వంగూరు మండల వాసులు

వంగూరు, జూన్ 06 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని గురువారం వంగూరు మండల నాయకులు కృష్ణారెడ్డి, సురేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవికి అచ్చంపేట నియోజకవర్గంతో పాటు వంగూరు మండలంలో అత్యధిక మెజార్టీని అందించామని సీఎంకు సూచించారు. నియోజకవర్గాన్ని, వంగూరు మండలాన్ని అభివృద్ధి పర్చేందుకు సీఎం ప్రత్యేక చొరవ తీసుకోవాలని వారు సీఎంను కోరారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు బడి బాట...

గద్వాల ప్రతినిధి జూన్ 6 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేసేందుకు, బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలనే ధృడ సంకల్పంతో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. గురువారం గద్వాలలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నుండి పాత బస్టాండ్ వరకు విద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బడి బాట కార్యక్రమంను జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీ ప్రారంభించి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి గాను చదువుకు దూరమైన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడమే ప్రభుత్వమే ఉద్దేశం అని అన్నారు. జూన్ 6 నుండి 19 వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమంను జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతను వివరిస్తూ, ఇంటింటి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో సాధించిన ప్రగతిని వివరించాలన్నారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, నాణ్యమైన మధ్యాహ్నం భోజనంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఆటపాటలతో విద్యను అందించడం జరుగుతుందని, బడి బయట పిల్లలను గుర్తించి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేస్తూ రోజు వారి కార్యక్రమాలలో భాగంగా 7వ తేదీన-బడి ఈడు పిల్లల ఇళ్లను సందర్శించాలి. 8 నుండి 10వ తేదీ వరకు కరవత్రాలతో ఇంటింటి ప్రచారం, అంగన్వాడీ కేంద్రాల సందర్శన, డ్రాప్ ఔట్స్ పిల్లలను గుర్తించి, బడిలో చేర్పించుట

బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ సంతోష్

(సిడబ్ల్యూఎస్ఎస్) ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి సమీప భవిత కేంద్రాల్లో చేర్పించాలి. 11వ తేదీన సమీక్ష నిర్వహించి 6 నుండి 10వ తేదీ వరకు జరిగిన కార్యక్రమాలపై గ్రామసభ, నమోదు కానీ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడం 12వ తేదీన పాఠశాల పునఃప్రారంభం అవుతునందున కావున తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ఏ ఏ పీ సీ కమిటీలచే చేపట్టిన పనులను ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రారంభిస్తూ పాఠ్య, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ చేయాలన్నారు తదిపరి కార్యక్రమాలపై ప్రణాళికబద్ధంగా చేయాలనీ అన్నారు. 13వ తేదీన ఎఫ్ ఎల్ ఎన్/ ఎల్ఐపి నిర్వహించాలి. 14వ తేదీన సామూహిక అక్షరాభ్యాసం, బాల సభ, 15వ తేదీన విలీన విద్యా దినోత్సవం, బాలికల విద్యా దినోత్సవం నిర్వహిస్తామన్నారు. 18వ తేదీన తరగతి గదుల డిజిటలీకరణ పై అవగాహన, మొక్కల పెంపకం ప్రాముఖ్యత పై విద్యార్థులకు అవగాహన కలిగించాలన్నారు. 19వ తేదీన అన్ని తరగతుల విద్యార్థులకు వివిధ క్రీడలను నిర్వహిస్తూ క్రీడా దినోత్సవం జరపాలని ఆయన తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యలను ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ ఇందిర, డి వై ఎస్ ఓ ఆనందర్, గద్వాల్ మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్, ఏం ఈ ఓ సురేష్, విద్యాశాఖ అధికారులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను అత్యంత పకడ్బందిగా నిర్వహించాలి...

- లోకల్ బాడీసీ అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 06 ప్రభాతవార్త: గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను అత్యంత పకడ్బందిగా నిర్వహించాలని లోకల్ బాడీసీ అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో లోకల్ బాడీసీ అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మరియు రీజినల్ కోఆర్డినేటర్ మధుసూదన్‌శర్మలు కలిసి గ్రూప్-1 పరీక్ష నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్ రూట్ అధికారులు, ఫ్లయింగ్ సా క్వాడ్స్, డిపార్టమెంటల్ అధికారులు, అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు, మరియు బాధ్యతలు గురించి తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు 18 కేంద్రాలను ఏర్పాటు చేశామని, 5221 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని, పరీక్ష కేంద్ర పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష రాయబోయే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలని, ఉదయం 9 గంటలకు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తామని, 10 గంటలకు పరీక్ష కేంద్రం యొక్క గేట్లు మూసివేస్తామని, ఒక్క నిముషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని తెలిపారు. పరీక్ష రాయబోయే అభ్యర్థులు పాదరక్షలు మాత్రమే ధరించాలని, బూట్లతో పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబోమని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న లోకల్ బాడీసీ అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

కాంగ్రెస్ వైఫల్యమే బిజెపి విజయం..

లక్షలాది ఓట్లు సాధించిన బిఆర్ఎస్ పార్టీ బిజెపితో కుమ్మక్కు అనడం మీ అవివేకం

నిరంజన్‌రెడ్డి నీ విమర్శిస్తే అభివృద్ధిని కించపరిచినట్టే

జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్

వనపర్తి టౌన్ జూన్ 6 ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలోని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో గట్టు యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మేఘారెడ్డి రాజకీయాలలో హుందాతనాన్ని కాపాడాలని తమ అంతర్గతపోరును అందరిపై రుద్దడం తగతని హితవు పలుకుతున్నాము. పూటకో పార్టీ మార్చే మీరు బిఆర్ఎస్ వెంట్రుక కూడా కదలచలేరు. 8 నెలల కాలంలో చెప్పుకోవడానికి ఒక్క అభివృద్ధి లేక మైకు పట్టుకుంటే, కర్రుకాల్చి వాతపెడుతూ, బొండపెడుతా, పాతిపెడుతా ఊతపాదాలు అయినాయి. రాజకీయాలు పార్టీల ములాసిద్ధంతాలపై ఉంటాయి. ఏ పార్టీ సిద్ధాంతం తెలియని మీరు సొంత పార్టీ వారిని ద్రోహులుగా చిత్రీకరించడం, నమ్మకద్రోహులను అందలం ఎక్కించడం నీకు తెలిసిన విద్య బిఆర్ఎస్ పార్టీ వీరోచితంగా పోరాటము చేసి లక్షలాది ఓట్లు సాధిస్తే బిజెపితో కుమ్మక్కు అయిందని ఆరోపించి అభాసుపాలు కావిద్దని హెచ్చరిస్తున్నాము. లక్ష 25 వేల ఎకరాలకు శాశ్వత సాగునీరు అందించి కోట్లాది రూపాయలతో అభివృద్ధి సాధించిన నిరంజన్‌రెడ్డిని విమర్శిస్తే సూర్యుని మీద ఉమ్మి వేసినట్టే అవుతుంది. చిన్నారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి మించిన అభివృద్ధి చేసినా నిరంజన్‌రెడ్డి చరిత్ర సృష్టించి భావితరాలకు ఆదర్శంగా నిలిచారని చేతనైతే ఇంకా అభివృద్ధి చేసి చూపించాలని సవాల్ విసురుతున్నాము. ఇకనైనా విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలి అని అన్నారు. ఈ పత్రికా సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పార్టీ అధ్యక్షులు పి.రమేశ్ గౌడ్, మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ ఉంగ్లమ్, తిరుమల్, ప్యాట తిరుపతయ్య పాల్గొన్నారు.

పత్రిక సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

బడిబాట ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే

మక్తల్ రూరల్, జూన్ 06 ప్రభాతవార్త : బడిఈడు పిల్లలను బడిలో చేర్పించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మక్తల్ నియోజవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు. గురువారం మక్తల్ మున్సిపాలిటీ టౌన్ తహసిల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహిస్తూ బడిబాట కార్యక్రమంపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను బడిలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంఈఓ అంగన్‌వాడి టీచర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్‌లు, పంచాయతీ సెక్రెరేలకు ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని తల్లిదండ్రులకు వీటి గురించి వివరించి చెప్పాలని తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ ప్రణాళిక ప్రకారం జూన్ 6వ తేదీ నుండి 19 తేదీ వరకు ప్రతిరోజు ప్రతి గ్రామంలో అధికారులతో పాటు పాఠశాల కమిటి చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, ప్రతి ఇంటిని సందర్శించి బడి ఈడుపిల్లలను బడిలో చేర్పించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య,హెచ్ఎం అనిల్‌గౌడ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బడిబాట కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పిడుగు పడి మహిళా మృతి...

వెల్దండ, జూన్ 06 ప్రభాతవార్త: వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన బొమ్మరిక కృష్ణవేణి (35) తన తల్లిగారి పొలంలో గురువారం పత్తి విత్తనాలు నాటుతుండగా మధ్యాహ్న సమయంలో చిన్న పాటి వర్షం కురియడంతో పాటు పిడుగుపాటుకు గురై మృతి చెందినది. పిడుగుపాటు ప్రమాదంలో కుటుంబ సభ్యులకు గాయమయ్యాయి. మృతురాలికి భర్త, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఎస్‌బీఐ మేనేజర్‌గా పి.దేవేందర్

వెల్దండ, జూన్ 06 ప్రభాతవార్త: వెల్దండ ఎస్‌బీఐ నూతన మేనేజర్‌గా పి.దేవేందర్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ మేనేజర్‌గా విధులు నిర్వర్తించిన రాములు బదిలీపై మన్ననూరుకు వెళ్లారు. నారాయణపేటలో మేనేజర్‌గా పనిచేసిన దేవేందర్ బదిలీపై వెల్దండ మండలకు వచ్చారు. ఈ సందర్భంగా నూతన మేనేజర్ దేవేందర్ మాట్లాడుతూ ఎస్‌బీఐ బ్యాంక్ కస్టమర్లకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని, రుణాలు పొందిన ఖాతాదారులు సరైన సమయంలో తమ రుణాలను చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి తోడ్పాటునందించాలని, బంగారు ఆభరణాలు బ్యాంక్‌లో పెట్టాలన్నారు.

బడిబాట కార్యక్రమం చేపట్టిన ఉపాధ్యాయులు

లింగాల, జూన్ 06 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం చేపట్టారు. బడిబాట కార్యక్రమాన్ని ప్రధానోపాధ్య యులు శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఏకలవ్య కూడలిలో బడి ఈడు కలిగిన పిల్లలను బడిలో చేర్చుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి భార్య మృతికి సంతాపం..!!

భూత్పూర్,జూన్ 6,ప్రభాతవార్త : ఆర్టీసీ ఉద్యోగి పిచ్చకుంట్ల భూషణ్‌శెట్టి బాలయ్య భార్య బాలమ్మ బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందగా విషయం తెల్సుకున్న మున్సిప ల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ మృతురాలి ఇంటికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించి తన తీవ్ర సంతాపం తెలిపారు.తన వంతు సహాయంగా రు.5000లను మృతురాలి భర్త బాలయ్యకు అందించారు.చైర్మన్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ అశోక్‌గౌడ్,గడ్డం ప్రేమ్‌కుమార్,గడ్డంయాదయ్య, సత్తూర్ సురేష్‌గౌడ్,గడ్డం రాములు,దొబ్బలి శ్రీశైలం తదితరులు సంతాపం తెలిపినవారిలో ఉన్నారు.బాలమ్మ ఆకస్మిక మృతి విషయాన్ని తెల్సుకున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ మృతురాలి ఇంటికి వెళ్లి ఆమె భౌతికకాయాని కి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.తన వంతు సహాయంగా రు.5000లు మృతురాలి భర్తకు బాలయ్యకు అందించారు.బీజేపీ రాష్ట్ర నాయకుడు సుదర్శన్‌రెడ్డి మృతురాలి ఇంటికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించి ఆమె కుటుంబీకుల్ని పరామర్శించి తన సంతాపాన్ని తెలిపారు.సుదర్శన్‌రెడ్డి వెంట బీజేపీ నాయకులు చీపుర్ల భీంసేన్,హరినాథ్‌గౌడ్ ఉన్నారు.

దేవస్థాన భూమిలో ఆక్రమ నిర్మాణాలను పరిశీలించిన డీపీఓ కృష్ణ

కల్వకుర్తి, జూన్ 06 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలం శిర్సనగండ్ల గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన భూమిలో చేపట్టిన ఆక్రమ నిర్మాణాలను గురువారం డీపీఓ కృష్ణ పరిశీలించారు. ఇంటింటికి పర్యటించి వెళ్లి ఆక్రమ నిర్మాణాలకు సంబంధించి ఏమైనా ధృవపత్రాలు ఉన్నాయా, ఎన్ని సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్నారు, ఇంటి నిర్మాణం, షాపు నిర్మాణం చేసేటప్పుడు గ్రామ పంచాయతీ నుంచి అనుమతులు తీసుకున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల దేవస్థాన భూమిలో ఆక్రమ నిర్మాణాల తొలగింపులపై కోర్టు నుంచి ఉత్తర్వులు ఉన్నాయా అని డీపీఓ కృష్ణ సర్వే నిర్వహించి వివరాలు సేకరించడం పట్ల ఇంటి నిర్మాణాలు తొలగిస్తారేమోనని చర్చించుకుంటున్నారు.

భక్తులకు అన్నదానం..

మక్తల్, జూన్ 06 ప్రభాతవార్త : అమావాస్య సందర్భంగా గురువారం మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్, ఉమామహేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణతో అభిషేకం, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన భజన సంకీర్తనలు భక్తులను అలరించాయి. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు బి. సూర్యాంజనేయులు, చిన్న కృష్ణయ్య, అనంతకుమార్, నారాయణరెడ్డి, అంజయ్య, నాని, ప్రవీణ్, శ్రీనివాస్‌రెడ్డి, అభిలాష్, వంశీ, పాపిరెడ్డి, శివరాం పాల్గొన్నారు.

గ్రూప్స్ 1 ప్రిలిమ్స్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

తీసుకునేందుకు, అభ్యర్థులను ఫ్రిస్కింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలో తీసుకురావడానికి అనుమతి లేదని, జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. పరీక్షల ప్రధాన పరిశీలకునికి తప్ప ఏ ఒక్కరూ పరీక్ష కేంద్రంలో సెల్‌ఫోన్‌తో వెళ్లడానికి వీలు లేదని తెలిపారు. వనపర్తి జిల్లాలో అవసరమైన మేరకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ఇప్పటికే టాస్క్‌ఫోర్స్ బృందం ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. రైతులకు నకిలీ విత్తనాలపై అప్రమత్తత, వ్యవసాయ మెలుకువలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం పంటలపై వివరిస్తూ సకాలంలో మంచి వర్షాలు, కురవడానికి కాకుండా నాణ్యమైన విత్తనాలు, సరిపడ ఎరువులు అందుబాటులో ఉన్నందున రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలను సజావుగా నిర్వహించాలని అందుకు అవసరమైన పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నాగేష్, ఆర్డీఓ పద్మావతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గద్వాల ప్రతినిధి జూన్ 6 ప్రభాతవార్త: ఈ వానకాలంలో జోగులాంబ జిల్లాలో 4.25 లక్షల ఎకరాల పంట సాగు చేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని జిల్లా కలెక్టర్ సంతోష్ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతికుమారికి తెలిపారు. ఈ సందర్భంగా శాంతికుమారి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నకిలీ విత్తనాలను అరికట్టి, అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వానాకాలం పంట సీజన్, విత్తనాలు ఎరువుల లభ్యత తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపుగా 4.25 లక్షల ఎకరాలలో ఈ వానాకాలంలో పంట సాగవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన విత్తనాలు మరియు రసాయనిక ఎరువులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జిల్లాలో మంచి వర్షాలు కురిసినందుకు ఈ వానకాలంలో రైతులు తమ పొలం దున్ని విత్తనం వేసుకోవడానికి సన్నద్ధమవుతున్న తరుణంలో రైతులు కొన్ని సూచనలు చేయడం జరగాలన్నారు. రైతులు లైసెన్సు కలిగిన విత్తన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని అలాగే కొనుగోలు చేసిన విత్తనాలకు వివరాలతో కూడిన రసీదు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. కల్తీ విత్తనాలు రాత్రిపూట గ్రామాల్లో కొంతమంది వచ్చి తక్కువ ధరకు అమ్ముతు ఉంటారు. కాబట్టి కల్తీ విత్తనాలు రాత్రిపూట అమ్మే వారి దగ్గర గ్రామాల్లో రైతులు తీసుకోకూడదని సూచించినట్లు తెలిపారు. అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.